కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 29, మే 2023 | 16 పేజీలు


# పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ - తారకరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**సిరిసిల్ల బ్యూరో, మే 28, ప్రభాతవార్త:** పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే తమకు ప్రథమ ప్రాధాన్యతని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు.

2లో...






## పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ

# దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించాలి



**మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** పదేండ్ల జిల్లా ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ధి ఉత్సవాలలో భాగంగా జూన్2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంపై జిల్లా అధికారులతో మంత్రి గంగుల కమలాకర్ సమావేశం నిర్వహించారు.

2వ పేజీలో..













## పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..





ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవంను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సంకల్పించిందని, ఈ నేపథ్యంలో ఉత్సవాల రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్ వివరాలను అధికారులకు వివరించారు. మండల నియోజకవర్గం, జిల్లా వారిగా నిర్వహించే ఏర్పాట్లపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతీ శాఖ పదేండ్ల ప్రగతి నివేదిక అభివృద్ధి పథకాలపై ఫ్లెక్సీ, సక్సెస్ స్టోరీ, ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ, పల్లె పట్టణాలలో, కార్యాలయాలలో తదితర విద్యుత్ దీపాలను వెలిగించాలని, ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని అన్నారు. **జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ..** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2న అవతరణోత్సవ వేడుకలు, 3న తెలంగాణ రైతు దినోత్సవం, 4న సురక్షా దినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమం, 14న వైద్య ఆరోగ్యం, 15న నపల్లె ప్రగతి, 16న పట్టణ ప్రగతి, 17న గిరిజనోత్సవం, 18న మంచినీలా పండుగ, 19న హరితోత్సవం, 20న విద్య, 21 ఆధ్యాత్మిక దినోత్సవం, చివరగా జూన్ 22న అమరుల సంస్మరణ కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, కరీంనగర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకి రవిశంకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

మొదటి పేజి తురువాయి..





ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో తారకరామ హస్పిటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎస్పీ అఖిల్ మహజన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ద వహించవద్దన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో బాగంగా ఈ మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రింబవళ్ల పని చేయడంతో పాటు ప్రతి నిత్యం ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బందికి మద్దతుగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగ, క్రీడలు తదితరవాటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే గొప్ప సంపదని పౌరులకు నిష్కలంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీస్ జీవితంలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీస్‌లు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందికి తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ లాంటివి మనదిన చర్యల్లో బాగంగా చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అత్యానిధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 40 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా డాక్టర్లను సంప్రందించాలని సూచించారు. మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించిన హస్పిటల్ యజమానులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు అధికారులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగేంద్రచారి, డాక్టర్‌లు మహేష్, రీనాశర్మిలి, పట్టణ, రూరల్ సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మోగిలి, ఆర్ఐ యాదగిరి, హస్పిటల్ నిర్వహకుడు దొంతుల రమేష్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్రంలో తాగు,సాగునీటికి డోకా లేదు.**

**రోజురోజుకు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది.**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.రైతులకు జిలుగు,జనుము,విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో రైతు సోదరులకు ప్యాక్స్ కేంద్రంలో సబ్సిడీపై జీలుగ,జనుము,విత్తనాలను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంటలు వేసే ముందు,భూసారం పెంచేందుకు ప్రతి యేటా రైతులకు పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగపడే జీలుగు,జనుముల విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా ప్యాక్స్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు జగిత్యాల నియోజకవర్గంలో 20 వేల ఎకరాలలో వరిసాగు చేసే నేడు 60 వేల ఎకరాలలో సాగవుతుందని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందిన అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ చీకట్లో ఉంటుందని ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు.నేడు 24 గంటల ఉచిత కరెంటును రైతులకు అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ సర్కార్ అన్ని అన్నారు.సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే రెండవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉందని నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో గ్రామగ్రామాన పట్టణంలో నూతన కరెంటు స్థంబాలు,ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి నిరంతర కరెంటు అందిస్తున్నామని గతంలో కరెంటు ఉంటే వార్త అని నేడు కరెంటు పోతే వార్త అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు,భగీరథ ద్వారా మంచినీరు,రైతుబంధు ద్వారా సాగుకు పెట్టుబడి,రైతుభీమా,ఉచిత కరెంటు, అందిస్తూ రైతుల జీవన విధానంలో మార్పు తేవడంలో పరిష్కారం చూపారని ఇవన్నీ నిజం కాదా అని అన్నారు.కేంద్రంలోని మోడీ సర్కారు రైతు వ్యతిరేక చట్టాలు చేసి రైతుల చావుకు కారణం అయిందని స్వయంగా దేశ ప్రధాని రైతులకు క్షమాపణ చెప్పడం మొదటిసారి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 15 వేల కోట్లు రైతు పెట్టుబడి కింద జగిత్యాలకు 200 కోట్ల రైతుబంధు నిధులు వస్తున్నాయని,భీమా కోసం 1200 కోట్లు ఇన్సూరెన్స్ చేస్తున్నారని,గతంలో సబ్సిడీ ఉన్న కాలంలో ఎన్ని నిధులు రాష్ట్రానికి రైతుల కోసం కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు.పదేపదే ప్రతిపక్షాలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధర్నాలు చేయడం ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మానుకోవాలని అవసరమైతే రైస్‌మిల్లుల ఎదుట ధర్నా చేయాలని,గ్రామంలో సైతం చెప్పడం జరిగిందని ఆ ప్రయత్నం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,ఎంపిపి లక్ష్మి,జెడ్పిటిసి మహేష్,కౌన్సిలర్ సమిండ్ల వాణిశ్రీనివాస్,మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు,రైతు బంధు జగిత్యాల రూరల్,అర్బన్ మండల కన్వీనర్‌లు నక్కల రవీంధర్‌రెడ్డి,జుంబర్తి శంకర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేంధర్,ప్యాక్స్ డైరెక్టర్లు,సర్పంచులు, ఎంపిటిసిలు,కౌన్సిలర్లు,రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## చెరగని కీర్తికి చిరునామా ఎన్‌టిఆర్

**- టిడిపి జిల్లా నాయకులు కొండయ్య**

**జగిత్యాల,ప్రభాతవార్త :** సినీ,రాజకీయ రంగంలో చెరగని కీర్తి,తరగని ప్రకీర్తి మాజీ సిఎం ఎన్‌టిఆర్‌ది అని టిడిపి జిల్లా నాయకులు బత్తుల కొండయ్య అన్నారు.జగిత్యాల పట్టణంలోని స్థానిక టవర్ సర్కిల్ వద్ద ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంకై అవకాశాలు కల్పించిన మహోన్నత నేత ఎన్‌టిఆర్ అని కొనియాడారు.రూ.2 కే కిలో బియ్యం,మండల వ్యవస్థ,మూఢంచేలా విధానం ద్వారా పాలన విధానంలో సంస్కరణలు చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని,ప్రజా హృదయాల్లో ఆయన రూపం,సేవలు పదిలమని అన్నారు.తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం విరాజిల్లుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి జగిత్యాల జిల్లా నాయకులు బత్తుల కొండయ్యయాదవ్,సోమ నారాయణరెడ్డి,జున్ను మల్లయ్య,మగ్గిడి గంగాధర్,నక్క లక్ష్మణ్,మారంపల్లి సాయిలు,కల్లెడ రాజిరెడ్డి,బడుగు వెంకట్రావు,కోయ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా తరాల చంద్రయ్య

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు ఎనగందుల గంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి.వెల్గటూర్ మండల అధ్యక్షుడుగా కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన తరాల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా కాశ నందయ్య,ఉపాధ్యాక్షులుగా ధంకా నర్సయ్య, (సంకెనపల్లి), మ్యాకాల శంకరయ్య(మొక్కాట్రావుపేట)ముగాల గోపాల్ (కప్పరావుపేట), ప్రధాన కార్యదర్శిగా బండారి సత్యనారాయణ (వెల్గటూర్),కార్యదర్శులుగా సిరిపురం రాజేశం,(కిషన్‌రావుపేట),మొకెనపల్లి శ్రీనివాస్ (సంకెనపల్లి),కాశ హనుమండ్లు (కిషన్‌రావుపేట),ప్రచార కార్యదర్శులుగా అవునూరి అనిల్(కొటిలింగాల),ఒడ్డెపల్లి మల్లేష్ (జగదేవుపేట్), బచ్చల తిరుపతి(జగదేవుపేట్),కోశాదికారిగా శగాని శ్రీనివాస్ (వెల్గటూర్), కార్యవర్గ సభ్యులుగా మర్రి రాజలింగు (రాజక్కపల్లి), బత్తిని శ్రీనివాస్ (కప్పరావుపేట),గుడికందుల శంకరయ్య(పైడిపల్లి),సలహాదారుగా వేముల రామన్న(వెల్గటూర్),ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ నియమ నిబంధనలను అనుసరించి సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని చెప్పారు.నాపై నమ్మకంతో నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బినామీల పేర్లతో ఎమ్మెల్యే దాసరి కాంట్రాక్టులు

- మట్టి మాఫియాకు మారుపేరు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
- ఎమ్మెల్యే దాసరికి టికెట్ ఇస్తే ప్రగతి భవన్ ముందు ధర్నా చేస్తాం
- మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక అమర్ చందర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య మాట్లాడుతూ బినామీల పేర్లతో కాంట్రాక్టులు, మట్టి మాఫియాకు మారు పేరు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని అన్నారు. అంతేగాకుండా రాబోయే 2024లో జరుగబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఇస్తే ప్రగతి భవన్ ముందు ధర్నా చేస్తానని అన్నారు. ఒక వేళ ఎమ్మెల్యే దాసరికి సిఎం కెసిఆర్ టికెట్ ఇస్తే మనోహర్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు. అంతేగాకుండా ప్రగతి భవన్ ముందు ధర్నా నిర్వహిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే దాసరి నియోజక వర్గంలో సొంత పార్టీ ప్రజాప్రతినిధులకు ఎలాంటి కాంట్రాక్టులు ఇవ్వకుండా బినామీల పేర్లతో కాంట్రాక్టులు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఎమ్మెల్యే దాసరి రెడ్డిపై మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరోపణలు చేశారు. అంతేగాకుండా నియోజక వర్గంలో పోలీసుల అండదండలతో తనకు అడ్డుగా వచ్చిన వారిపై కేసులు పెట్టి పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం రోడ్ల విస్తరణలో భాగంగా పనులు చేపట్టినప్పుడు ఎమ్మెల్యే దాసరికి సంబంధించిన పాఠశాల ప్రహరీ గోడ కూల్చే సమయంలో జెసిబితో గోడను తొలగించిన సమయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన పదవిని అడ్డు పెట్టుకొని జెసిబిని పోలీసు స్టేషన్ పెట్టించి సుమారు ఒక లక్ష 78వేల 684 రూపాయలు ఖర్చు పెట్టించారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు నిజాయితీగా పరిపాలన చేయాలని ఎమ్మెల్యే దాసరి చెప్పే అక్రమమైన పనులు నిర్వహిస్తే దానికి మీరే బాధ్యత వహిస్తారని హితవు పలికారు. నీకు దమ్ముంటే పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో నాపై పోటీ చేసి సత్తా నిరూపించుకోమని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీరు మార్చుకొని నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని పేర్కొన్నారు.



### చిల్లర రాజకీయాలు చేస్తే రాబోయే ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెబుతాం...

### ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర నాయకులు సురేందర్ సన్నీ

చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర నాయకులు సురేందర్ సన్నీ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో బినామీ పేర్లతో కాంట్రాక్టు నిర్వహిస్తూ ఇసుక, మట్టి, మాఫియాకు సపోర్టు చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని సురేందర్ సన్నీ తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మద్దతు తెలిపి ఉద్యమంలో ఎంతో సహకారం చేశామని పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి పనుల పేరుతో అయ్యప్ప టెంపుల వద్ద మజీద్ రోడ్డు విస్తరణలో భాగంగా ఎనిమిదో వార్డులో సుమారు 63లక్షల రూపాయలు ఎమ్మెల్యే దాసరి కాజేయాలని చూశారని, అదేవిధంగా ఒక కోటి 55లక్షల రూపాయల పనులకు సంబంధించిన దుర్వినియోగం చేశారని ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర నాయకులు సురేందర్ సన్నీ పేర్కొన్నారు. ఈ విషయమై పలువురు ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తే తమ భార్యపై నా కుటుంబంపై పోలీసులచే భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. నియోజక వర్గం ఏ ఒక్క దళితునికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే మనోహర్‌పై మండిపడ్డారు. త్వరలోనే ఎమ్మెల్యే దాసరిపై సిఎం కెసిఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షున్ని కలిసి ఎమ్మెల్యే దాసరి చేసిన అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, జెఎసి ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు బొంకూరి సన్నీ తెలిపారు.

## తోటపెల్లి రిజర్వాయర్ భూములు రైతులకు తిరిగి ఇవ్వాలి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్, ఏకగ్రీవ తీర్మాణం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం పార్టీ అధ్యక్షులు దుద్దెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మహా సంఘటన అభియాన్ కోకన్వీనర్ సాయిని మల్లేశం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ పార్టీ హుస్నాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ బొమ్మ శ్రీరాం చక్రవర్తి గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు అత్యంత పవిత్రంగా భావించే పార్లమెంట్ నూతన భవనాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని, అలాగే దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడిన వీరసవర్కార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్రం నేడు అప్పుల రాష్ట్రంగా మారిందని, కుటుంబ పాలనతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని అన్నారు. దళిత బంధు కొందరికి మాత్రమే ఇచ్చి మిగిలిన వారికి ఎందుకు



ఇవ్వలేదని, కొత్తరేషన్ కార్డులు గడిచిన ఇన్ని ఏండ్లలో ఒక్కటి కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు స్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటని, లక్ష రూపాయల రుణ మాఫీ ఇప్పటి వరకు చెయ్యలేదని, నిరుద్యోగులకు భృతి ఏమైందని, తోటపెల్లి రిజర్వాయర్ కొరకు సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని లేనిచో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ ప్రభుత్వ గాథలు అన్నీ ఇన్ని కావని అన్నారు. జూన్ నెలలో ప్రారంభం కానున్న బీజేపీ పార్టీ మహా సంఘటన్ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి బీజేపీ కార్యకర్తలు వెళ్ళి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా లీగల్ సెల్ కోకన్వీనర్ బాకం సంపత్, మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోయిని వంశీ కృష్ణ, కంది శంకర్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గాద్దాసు సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, నాయకులు వంగర మల్లేశం, పొన్నం శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అధ్యక్షులుగా నగునూరి అశోక్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



జిల్లా రైస్ మిల్లర్స్ ఇండస్ట్రీస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా సుల్తానాబాద్‌కు చెందిన వ్యాపారి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్‌ను ఎన్నుకున్నారు. జిల్లా మిల్లర్స్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మూడు సంవత్సరాల కాలం అధ్యక్షుడిగా విధులు నిర్వహించేందుకు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కోలేటి మారుతి, జనరల్ సెక్రటరీగా కట్కూరి రాజేశం, ట్రెజరర్ అయితు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాదూరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కొమురవెల్లి రామ్మూర్తి, కట్ట శ్రీనివాస్, దన్నమనేని తిరుపతి రావు, చకిలం సత్యనారాయణ, ఆకుల రాములు, జాయింట్ సెక్రటరీ కట్ట సత్యం, చెకిలం మారుతి, రామారావు, అల్లంకి కరుణాకర్, నర్సయ్య, సుధాకర్‌లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సమస్యలపై పోరాడుతానని, మిల్లర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని అన్నారు. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి గోల్డ్ మెడల్ ప్రదానం...

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న సోమినేని వైష్ణవి పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించింది. అలాగే ఇటీవల విడుదలైన పాలిసెట్ ఫలితాల్లో 114 ర్యాంకు సాధించగా కరీంనగర్‌కు చెందిన వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైష్ణవికి గోల్డ్ మెడల్ అందజేశారు. దీనితో పాటు నగదు 3000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి వైష్ణవిని గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు, ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...

చందుర్తి, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ సీనియర్ నాయకులు లింగంపలి (నెంబర్) వెంకటి ఆధ్వర్యంలో తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. పేదలకు కూడు, గూడు అందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రాజయ్య, రవి, దేవరాజం, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వసూళ్ల కోసమే ఇళ్ల స్థలాల డ్రామాలు

కోరుట్ల, ప్రభాతవార్త

అక్రమ వసూళ్ల కోసమే ఇళ్ల స్థలాల కోసమే డ్రామాలు ఆడుతున్నారని, దళితుల భూముల్లోనే ఎర్రజెండాలు పెట్టడం సరికాదని దళిత సంఘ నాయకుడు బద్ది మురళి అన్నారు. కోరుట మున్సిపల్ పరిధిలోని ఎకిన్‌పూర్ గ్రామంలోని డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సీపీఐ నాయకులు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని సమావేశం ఏర్పాటు చేసి, తమగ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలు పాతారన్నారు. ఈ భూమి గతంలో దళితులకు పట్టాలిచ్చారని, ఈ భూమిలో వర్షాదార పంటలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. గత రెండు నెలలుగా జంబిగద్దె ప్రాంతంలో ఈవిధంగానే స్థలాలు ఇప్పిస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజల నుండి 5వంల నుండి 2వేల 5వందల వరకు వసూలు చేశారన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కానీ ఇలాంటి అక్రమ



వసూలు చేసే వారిని నమ్మకూడదని హితవు పలికారు. సీపీఐ నాయకులు వెంటనే దళితులకు క్షమాపణ చెపా ్పలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాజేందర్, గంగాధర్, పెద్దులు, రవిబాబు, సంజయ్, రమేష్, గంగాధర్, అంజమ్మ భవాని, వర్షిత దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గేట్ వే ఆఫ్ జగిత్యాలగా అమరవీరుల పార్కు

**పట్టణ ప్రజలకు పార్కులో వ్యాయామంతో ఆనందం,ఉత్సాహం**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 2వ తేదినా అమరవీరుల స్మారక స్థూపం పార్క్ ప్రారంభించనున్న సందర్భంగా అమర వీరుల పార్కును సందర్శించి పనులను పరిశీలించి,జూన్ 2 నాటికి సిద్దం చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ మంద మకరంద్. జగిత్యాల పట్టణానికి తలమానికంగా అమరవీరుల స్థూపం పార్కు ఏర్పాటు అందంగా,సుందరంగా తీర్చిదిద్ది గేట్‌వే ఆఫ్ జగిత్యాలగా అమరవీరుల స్థూపం తీర్చిదిద్దడం జరిగిందన్నారు.పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ మంజూరుచేసిన టియుఎఫ్ఐడిసి నిధులు,మున్సిపల్ నిధులు, ఎంపి దామోదర్‌రావు మంజూరుచేసిన నిధులతో అమరవీరుల స్థూపం, పార్కు పనులు చేపట్టడం జరిగింద న్నారు. జగిత్యాల పట్టణ ప్రజలు మానసిక ఒత్తిడి నుంచి దూరం చేయడానికి మంచి ఆహ్లాద కరమైన వాతావరణం పచ్చని చెట్లతో అమరవీరుల పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జగిత్యాల పట్టణంలో హౌసింగ్‌బోర్డులో,మినీ ట్యాంక్ బండ్ చింత కుంట వద్ద,లింగం చెరువు వద్ద, ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కాలేజి వద్ద, టిఆర్‌నగర్‌లో, పట్టణంలో పలుచోట్లలో ఓపెన్ జిమ్,పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జగిత్యాల పట్టణంలో రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన పార్కును గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని పార్కులో వాకర్స్ కోసం నూతనంగా టైల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,రూ.50 లక్షలతో పిల్లలకు పెద్దలకు మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందని త్వరలోనే పనులుపూర్తి అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్, ఆటో యూనియన్ అధ్యక్షులు తొలిప్రేమ శ్రీనివాస్, పట్టణ ఎస్టీ సెల్ శ్రీరామ్, బిక్షపతి, ఎస్సీ సెల్ పవన్, మున్సిపల్ అధికారులు గజెంధర్, అనిల్, బాలే శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ముప్పై సంవత్సరాల తరువాత కలువడం ఆనందంగా ఉంది**

**- ఉప సర్పంచ్ వేముల రవీందర్ గౌడ్**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ముప్పై సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజంతా ఆట పాటలతో సరదాగా గడిపారు. వారికి విద్యా బుద్ధలు నేర్పిన గురువులను శాలువాతో సత్కరించి, పాదాభివందనం చేసి, గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. ఒక్కొక్కరూ ఒక్కొ రంగంలో స్థిరపడగా, ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరం అండగా నిలవాలని అనుకున్నారు. ముప్పై సంవత్సరాల తరువాత సుమారు 120 మందిమి ఒక్క దగ్గర కలవడం ఆనందంగా ఉందని మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేముల రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సమ్మేళనంలో అదే బ్యాచ్‌కు చెందిన 143 ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు సుంచు బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి, సామాజిక సేవకుడు జనగామ శ్రీనివాస్ గౌడ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నకు కోడెమొక్కు చెల్లించిన బిజెపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త :

ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ రాజన్న ఆలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం కోడెమొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా ప్రధాని మోడీ నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తే ప్రతిపక్షాలు రాజకీయం చేసి వారి కుటిల నీతిని బయటపెడుతూ మోడీ ప్రతిష్టతను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జాతీయతకు సంస్కృతి సంప్రదాయాలను దేశ ఐక్యతను ప్రతిబింబించే పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం చేసిన కార్యక్రమానికి మద్దతుగా అన్ని మండల కేంద్రాల్లో పూజలు నిర్వహించాలన్న పార్టీ ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, పిన్నింటి హన్మాండ్లు, సుదర్శన యాదవ్, నామాల శేఖర్, గుడిసె మనోజ్, సత్యం, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.






## రామారావుకు భారతరత్న బిరుదు ప్రకటించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఎన్టీఆర్ శతజయంతిని కోరుట్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పెట్టిన తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు, ఆస్తిలో మహిళలకు సమానహక్కు, మాండలిక వ్యవస్థ ప్రపంచ చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజగణేష్, బాల మారుతి, మహదేవ్, రాములు, విజయ్, సాయాబు, అభి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దూలూర్ గ్రామంలో యువకులకు క్రీడా సామాగ్రిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం మానసిక ఉల్లాసం కోసం ఆటలు ఆడాలని వారికి ఉన్న సమయాన్ని మంచి పనుల కోసం వినియోగించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ముఖ్యంగా మద్యపానం, ఈ రోజుల్లో యువత మాదకద్రవ్యాల వైపు చూడకుండా మంచి అలవాటులతో ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దయ లక్ష్మీ, నర్సయ్య, బీజేపీ నాయకులు మేడిపల్లి గంగాధర్, చీర్ణం రాజరెడ్డి, చిన్నారెడ్డి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లెజండరీ అవార్డు అందుకున్న రాజ్‌కుమార్

చిగురుమామిడి, ప్రభాతవార్త



విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ విజయవాడలో నిర్వహించిన విశ్వకర్మ లెజండరీ అవార్డు 2023 కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సుందరగిరి గ్రామ కళాకారుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ గాయత్రి పీఠాధిపతులు శ్రీకాంతేంద్ర స్వామి, భువనేశ్వరి పీఠాధిపతులు దవత్తురి శక్తి భోగార్డాసన్ స్వాముల ఆశీర్వాదంతో, విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుశ్పగిరి ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ చైర్మన్ తోడేటి శ్రీకాంత్ వెంకట్ విశ్వకర్మ చేతుల మీదుగా విశ్వకర్మ లెజండరీ అవార్డును అందుకున్నట్లు రాజ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా పక్షాన ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి తాను ఎల్లవేళలా కృతజ్ఞుడై ఉంటానని, గురువులకు, పెద్దలకు తోటి కళాకారులకు రాజ్‌కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ వైద్యుల జిల్లా కమిటీలో మండలానికి కీలక పదవులు



మల్హర్‌రావు, మే 28, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ మల్హర్‌రావు మండల గ్రామీణ వైద్యులకు పలు కీలక పదవులను కట్టబెట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా రెండవ సారి మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా ముడితనపెల్లి ప్రభాకర్, మల్లారం గ్రామానికి చెందిన లింగన్నపేట శ్రీనాథ్‌ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి దొడ్ల అశోక్, మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్, సీనియర్ వైద్యులు దేవి భూమయ్య, సత్యనారాయణ, సాంభయ్య, చారి పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు

మహముత్తారం, మే 28, ప్రభాతవార్త

రైతుల యొక్క భూసారం పెంపొందించుటకు గాను జీలుగ విత్తనాలు సబ్సిడీపై మహముత్తారం పిఏసిఎస్‌లో 80క్వాంటాళ్లు అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 30కిలోల బస్తా ధర రూ.2,407, సబ్సిడీ రూ.1564.80లు పోను రైతు 842.70 చెల్లించ వలసి ఉంటుందని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్, పట్టాపాస్ పుస్తకంతో గ్రామ సమీపంలోని రైతువేదికలో వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈఓ) వద్ద పర్మిట్ తీసుకొని, అట్టి పర్మిట్‌తో పిఏసిఎస్ వద్ద డబ్బులు చెల్లించి బస్తాలు తీసుకోవాలని తెలిపారు. పర్మిట్ తీసుకున్న రోజే బస్తాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తరువాత రోజున బస్తాల కోసం వెలితే పర్మిట్ నంబర్ పని చేయదన్నారు. కావున సంబంధిత రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

## ఆకాష్‌ను సన్మానించిన గంగారం యువత



కాటారం, మే 28, ప్రభాతవార్త

పాలిసెట్ ప్రవేశ పరీక్ష 2023 ఎంబైపీసీ విభాగంలో 116/120మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన గంగారంకు చీర్ల ఆకాష్‌ను గంగారం గ్రామ యువత ఆధ్వర్యంలో శాలువా, పూలబోకేతో ఆదివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాటిపాముల స్వామి హజరై ఆకాష్‌ని అభినందింపజేశారు. ఈకార్యక్రమంలో గంగారం గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 10న లోక్ అదాలత్

భూపాలపల్లి, మే28, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జూన్ 10వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందని సీఐ రాంనర్సింహారెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, భూతగాదాలు, వివాహ బంధాలు, దొంగతనాలు వంటి కేసుల విషయంలో జూన్ 1 నుండి 10వ తారీఖు వరకు ఇరు వర్గాలు రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో కేసులను క్లోజ్ చేసుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పట్టణంలో వాహన తనిఖీలు



భూపాలపల్లి రూరల్, మే 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద భూపాలపల్లి సిఐ రామ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వాహన తనిఖీలను చేపట్టారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించి ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈతనిఖీల్లో ఎస్ఐ ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు మధుసూదన్, వెంకట్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



## దేశంలో ఎనలేని పార్టీ బిఆర్ఎస్

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

-బిఆర్ఎస్ బలాగాన్ని చాటేందుకే ఆత్మీయ సమ్మేళనం

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

రేగొండ, మే 28, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బలగాన్ని చాటి చెప్పేందుకే తాము ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. రేగొండ మండలకేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో బిఆర్ఎస్‌కు ఉన్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని స్థితిలో బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, జడ్పీటీసీ సాయిని విజయ, వైస్ ఎంపిపి కుందురు ఉమారాణి-విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మటికే సంతోష్, పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, రైతుబంధు కో-ఆర్డినేటర్ హింగే మహేందర్ రావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రహీం పాషా, జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దాసరి నారాయణ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు కానుగంటి శ్రీనివాస్, అమ్ముల రాజయ్య, పట్టెం శంకర్, స్థానిక అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, రమేష్, కుమారస్వామి, కట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్య నేర్పిన బడికి విరాళం



మొగుళ్లపల్లి, మే 28, ప్రభాతవార్త

ఒనమాలు నేర్పిన పాఠశాల అభివృద్ధి కొరకు లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాఠశాల పూర్వపు విద్యార్థి చందుపట్ల రఘోత్తంత రెడ్డి తన తండ్రి మహేందర్ రెడ్డి జ్ఞాపకర్థాం రూ.5లక్షల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1987-88లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయతను చాటుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతా చార్యులు, సంపెల్లి మోహన్ రావు, వెంకటరాం నర్సయ్య, వెంకటమల్లు, సాంభయ్య, నాగరాజు, స్థానిక సర్పంచ్ మోటే ధర్మారావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, విద్యార్థులు పడిదల బాపురావు, గడ్డం రవి, పడిదల స్వామి రావు, బొల్లేని రాజ్ కుమార్, సదాశివుడు, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్‌తో పాటు 80మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం

భూపాలపల్లి, మే28, ప్రభాతవార్త

ఓటమి భయంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించటం లేదని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు టీబీజీకేఎస్ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీబీజీకేఎస్‌ను ఓడించుటకు సిద్ధంగా ఉన్నందున ఎన్నికలు నిర్వహించుటకు ముందుకు రావటం లేదని అన్నారు. ఎన్నికల తేదీ ప్రకటించని పక్షంలో జాతీయ సంఘాలుకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమ్మివేయాలని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్న క్రమంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేసి లాభం పొందాలని తెలంగాణ సర్కార్ చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఆర్థిక వనరులను ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటూ వేలకోట్లు చెల్లించకుండా నూతన గనులను చేపట్టకుండా దివాలా తీయించి ప్రవేట్ వారికి అప్పగించుటకు సిద్ధంగా ఉన్నారు. సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల వేతన ఒప్పందంలో జాప్యంను నిరసిస్తూ సమ్మెకు సిద్ధం కావాలని బుచ్చయ్య కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి జనరల్ సెక్రటరి రఘు పతి రెడ్డి, ఫిట్ సెక్రటరి బండి శ్రీనివాస్, నాయకులు రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వృద్ధునికి అండగా నిలిచిన పోలీసులు

**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన చిన్నాల కొమురయ్య అనే వృద్ధుని యావత్ ఆస్తిని తన బావమరుదులు పంచుకొని అర్ధంతరంగా అంగడి సమీపంలోని నిర్మానుష ప్రాంతంలో వదిలేసి వెళ్లగా కొమురయ్య విషాద గాథను తెలుసుకున్న వర్ధన్నపేట సిఐ గడ్డం సదన్‌కుమార్ వెంటనే స్పందించి ఘటన స్థలానికి వెళ్లి వృద్ధిని ఇంటికి తరళించారు. కొమురయ్యకు సపర్యాలు చేసి కొత్తబట్టలు ఇచ్చారు. తన బావమరుదులు చందు పెద్ద సాయిలు, చందు కొమురయ్య, చందు పర్వతాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నేటి నుండి వృద్ధుని బాగోగుల బావమరుదులు తప్పకుండా చూడాలన్నారు. లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుళ్ల సంపత్, రవీందర్, సత్యం, రఫి, సోమ్లానాయక్ తదితరులు ఉన్నారు.



# స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించాలి

**-వార్త కథనాలకు స్పందించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**-ప్రమాదాల నివారణపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు పలు సూచనలు చేసిన ఏఎస్పీ**




**భద్రాచలం, ప్రభాతవార్త ::**

భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం వార్త పత్రికలో "ఈ పాపం ఎవరిది ..?" అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పందించారు. ఆదివారం ఉదయం వెంటనే బ్రిడ్జిపాయింట్ వద్దకు చేరుకుని వరుస ప్రమాదాలకు కారణమైన స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించమని ఆదేశించారు. శనివారం తెల్లవారు జామున ఆక్సిడెంట్ అయిన బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి ఆక్సిడెంట్‌కు గల కారణమైన స్పీడ్ బ్రేకర్‌లో ఉన్న లోపాలను గుర్తించి నిబంధనలకు విరు ద్ధంగా ఏర్పాటు చేసిన, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కల్పిస్తున్న వాటిని తొలగించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఎస్సైకు తగు సూచనలు చేశారు. రేడియం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయమని, ఫారెస్టు చెక్‌పోస్టు నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు ఇంకా ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అనంతరం


ఈ పాపం..
ఎవరిది?

ఇదే విషయంపై నేషనల్ హైవే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టడానికి మీ వంతు కృషి చేయాలని సంబంధిత అదికారులకు సూచించారు. అనంతరం వాహనదారులను ఉద్దేశించి ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకుండా



అతివేగంగా తమ వాహనాలను నడపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగు తున్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మద్యం త్రాగి వాహానాలు నడపరాదని భద్రాచలం, చుట్టుపక్క ప్రజలకు అనేక సూచనలు చేశారు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28ః**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వ రరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఏరియా అధికారులు, గుర్తింపు సంఘం నాయకులతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్స వా లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం భద్రాద్రి స్టేడియం సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సింగరేణి ప్రగతికి సంబంధించిన ఫొటో గాలరీని ఏర్పాటు చేయాలన్నారు. ఆ తర్వాత పీకేఓసీ-4 వ్యూ పాయింట్‌ను, కేపీయూజీ మైన్ సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నాగేశ్వ రరావు, డి.వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, మధుసూధన్‌రావు, శోభన్, రామేశ్వర్‌రావు, షబ్బీరుద్దీన్, నబీ, టీబీజీకే ఎస్ నాయకులు వీరభద్రయ్య పాల్గొన్నారు.



## భారతీయ పారంపరిక కృషి మేళా-2023 సెమినార్‌కు ఎంపికైన గిరికత్తుల వెంకన్న

**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**



కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విభాగం ఇండియాన్ నాలెడ్జ సిస్టమ్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా గౌహతిలో నిర్వహిస్తున్న భారతీయ పారాంపరిక కృషి-2023 లో భాగంఆ నాలుగు రోజుల పాటు జరిగే సదస్సుకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సకవరాజ్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరికత్తుల వెంకన్న ఎంపిక అయ్యారు. జూన్ 3 నుండి 6వ తేదీ వరకు అస్సాంలో గౌహతిలోని తేజ్‌పూర్ విశ్వవిద్యాలయంలో జరిగే సదస్సుకు అఖిల భారత స్థాయిలో సుమారు 1000 మంది రైతులు పాల్గొంటారు. ఈ సెమినార్‌లో సేంద్రియ వ్యవసాయంపై కేంద్ర నప్రభుత్వం ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పలు అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ సందర్భంగా గిరికత్తుల వెంకన్న మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అదిగురు ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మదిపెద్ది గోపిమాధవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషా దయాకర్

**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**



మండలంలోని జింకురాం తండ గ్రామ పంచాయతీ పరిధిలోని పిక్లతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోతు మంగమ్మ భోజ్యల కుమారుడు మాలోతు రాజేందర్-అనూషల వివాహ వేడుకలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుందర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పున్నమయ్య, ధూమ్ సింగ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:**

వచ్చేనెల 4వ తేదీన జరిగే ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్‌లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మామిడిపల్లి బుచ్చి రాములు ఇంటి వదనద కూలీలైన్ ఏరియా సీపీఐ ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రాజ్యాంగం, లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అడ్డు అదుపు లేకుండా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని అనేక ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈ ప్రజాగర్జన బహిరంగ సభ కొనసాగుతుందని అన్నారు.

# పేదల పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు అండగా నిలవాలి

**- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని, కాంగ్రెస్ ప్రజలు మరువవద్దు**
**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నేతలు ఆదివారం ర్యాలీ తీసి నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువకులు, రైతులు, మహిళలు చేరగా కేకే మహేందర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్ళు, నియామకాలు నిధులు అనే నినాదాన్ని కల్వకుంట్ల కుటుంబం తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆరోపించారు. లక్షల కోట్ల ప్రజా సొమ్మును దోచుకొని, రాష్ట్ర ప్రజలను అప్పులు చేసిన ఘనత కేసిఆర్‌ది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి ప్రజలు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయని ఆశపడ్డ ప్రజల ఆశలు అడియాశలయ్యాయని అన్నారు. రైతులు బాధపడుతుంటే ఆదుకోవాల్సి న రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. నేరెళ్ళ ఘటన మరువక ముందే అక్రమ ఇసుక రవాణా వల్ల మళ్లీ దేశాయిపల్లి యువకుడు మృతిచెందాడని అన్నారు. ఇక్కడి సహజ సంపదను దోచుకెళ్లి కోట్లు గడిస్తున్నది మంత్రి కేటిఆర్ కాదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన అన్నదాతలకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామన్న కేసీఆర్ హామీ ఎటుపాయే అని గుర్తు చేశారు. కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీలు ఇవ్వని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల సంగతి జాడే మరిచారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం పల్లెల్లో ఇప్పటికీ కనిపిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం ప్రవీణ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, చోటు, గట్టు లింగారెడ్డి, ఎల్లారెడ్డి, దేవయ్య, రవి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**- లారీల ద్వారా ధాన్యాన్ని తరలించేందుకు కష్టపడుతున్న వైనం**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

లారీల కొరతతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ధాన్యాన్ని తరలించేందుకు తంగళ్లపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను, వ్యాన్లను పంపుతూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతల కోసం వచ్చిపోయే లారీలను ఆపుతూ డ్రైవర్లను బ్రతిమిలాడుతూ లారీలను కొనుగోలు సెంటర్లకు పంపుతూ తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, పోలీసుల సహకారంతో కొంతవరకు కొనుగోలు సెంటర్లకు వాహనాలు తరలు తున్నాయి. దీంతో కొంతవరకు రైతులకు బాధలు తప్పుతున్నాయి. కొనుగోలు సెంటర్లు ప్రారంభమైన మొదట్లోనే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన ప్రణాళికలు తీసుకుంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. రైతుల



కోసం సహకారం అందించడానికి రోడ్లపైకి వచ్చి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

# జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్

**- మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



నట సార్వభౌమ, పద్మ శ్రీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జనం గుండెల్లో చెరగని ముద్ర మహనీయుడని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం అయ్యప్ప దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు సినీ రంగంలో నట సార్వభౌమునిగా, ఇటు రాజకీయంలోనూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేసిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని అన్నారు. ఎన్టీఆర్ సేవలు ఇప్పటికీ ప్రజలు నెమరు వేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది ఉప్పు రాజ్‌కుమార్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులున్నారు.

# ముస్తాబాద్ బంద్‌కు పిలుపు

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని శివకేశవ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మాణం జరుగుతున్న ఇళ్ల నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని ఆరోపిస్తూ కొద్ది రోజులుగా పట్టణంలో ఆందోళనలు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. అయితే గతంలో అదే దారిలో ఇంటి నిర్మాణం చేసిన వారికి పదహారు ఫీట్లకు అనుమతులు ఇచ్చిన వారే ఇప్పుడు ఐదు ఫీట్లు సెట్ బ్యాక్ చేసి నిర్మాణం జరుపుతున్నాం అనడం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు అన్నారు. గ్రామ చావడి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాన్ని ఆపి, తొలగించాలని అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసి అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినా పనులు నిలిపివేయాలని నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప తదుపరి చర్యలు చేపట్టనందున అధికారుల తీరును నిరసిస్తూ వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ముస్తాబాద్ పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, మాజీ వార్డు సభ్యులు దీటి నర్సింలు, ఆరుట్ల మహేష్ రెడ్డి, జిల్లెల్ల ఉపేందర్, ఒరుగంటి సత్యంతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాతబస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్ జెండాను అవిష్కరించారు కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సిని పరిశ్రమలో రాజకీయంలో ప్రజలందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహనీయుడు అని అన్నారు. తెలుగు ప్రజల గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ జన్మనిచ్చిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, బొమ్మియా, ఎండి ఆయూబ్ ఖాన్ అడెపు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహ కుటుంబానికి చేయుతనిచ్చిన కౌన్సిలర్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



పట్టణంలోని 36వార్డు సుందరయ్యనగర్ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సరోజన కౌర్ కూతురు వివాహనికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అదివారం 50కిలోల బియ్యం అందజేశారు. అనంతరం వదువు వరులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వేంకటేశం, కొక్కుల నర్సయ్య, మల్లేశం, అంబాదాస్, నంగునూరి శ్రీనివాస్, మల్లేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శివనగర్ శివాలయంలో ప్రధాని మోడి కి ప్రత్యేక పూజలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడి క్షేమం కొసం శివనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదివారం పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్టా ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయతకు సంస్కృతిక సాంప్రదాయలను ప్రతిబింబిచే కార్యక్రమానికి మద్దతుగా మెడి అయువు అరోగ్యాలతో వుండాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఉన్నత స్థాయిలో ఉంచడానికి నరేంద్ర మోడి శక్తినివ్వాలని రాజరాజేశ్వర స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు. అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జూయింట్ కన్వీనర్ అడేపు రవీందర్, పట్టన ప్రధాన కార్యదర్శి కైలాస్ శ్రీహరి, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా సేవలు అందించండి

**- వైద్య శాఖలో పనిచేస్తున్న 29 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ ఆర్డర్స్ జారీ**

**- రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేయడం అభినందనీయమని, క్రమబద్ధీకరణ పొందిన ఉద్యోగులు బాగా పనిచేసే ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు 19మంది వైద్య సహాయకులు, 8 ల్యాబ్ టెక్నీషియన్లు, 2 ఫార్మసిస్ట్‌లకు మంత్రి క్రమబద్ధీకరణ ఉత్తర్వులను ఉద్యోగులకు అందజేశారు. వీరందరూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిపైన పనిచేస్తున్నారని, వీరి సేవలను పర్మినెంట్ చేయడం సంతోషకరమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ,



ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి, చొప్పదండి మానకొండూరు శాసనసభ్యులు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉన్న అనిల్‌కుమార్ గౌడ్, మేయర్ వై.సునీల్‌రావు, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జీవీ శ్యాంప్రసాద్‌లాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే.లలితాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ వేణు మూర్తికి జీవన సాఫల్య పురస్కారం




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** హన్మకొండలో ఆదివారం లయన్స్ అంతర్జాతీయ సేవ సంస్థ నిర్వహించిన తెలంగాణ లెవెల్ కంటి ఆసుపత్రిల సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేకర్, కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తికి కంటి ఆసుపత్రి ద్వారా చేస్తున్న సేవలకు గాను జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. ఇదే సమావేశంలో కోల అన్నరెడ్డి నేత్రదానం కార్యక్రమంలో విశేషమైన సేవ చేసినందుకు గాను అవార్డు ఇవ్వడం జరిగింది. డాక్టర్ విజయ్ దేశముఖ్ అత్యధిక ఆపరేషన్లు నిర్వహించి నందుకు గాను అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ పురస్కారాల వల్ల మా బాధ్యత మరింత పెరిగిందని అవార్డు గ్రహీతలు తెలియజేశారు.

# సివిల్స్ ర్యాంకర్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పారమిత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఆవుల సాయి కృష్ణ ఇటీవల ప్రకటించిన సివిల్ సర్వీసెస్ ఫలితాలలో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ జాతీయ స్థాయిలో 94వ ర్యాంక్ సాధించారు.

తన అత్యుత్తమ ప్రతిభతో జిల్లా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. పారమిత పాఠశాలలో చదువుతున్న సందర్భంలో ఆనాటి కలెక్టర్ సుమితా డావ్రా ఉపన్యాసంతో ఆకర్షితుడై 8వ తరగతిలోనే భిన్నంగా ఆలోచించి ఐఏఎస్ సాధనే లక్ష్యంగా పెట్టుకోవడం గమనార్హం. ఎన్ఐటి వరంగల్‌లో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఐఏఎస్ పరీక్షలకు తయారు కావడం జరిగింది. 2017లో 728 ర్యాంకు వచ్చినప్పటికి పట్టు వదలని విక్రమార్కుడిలా 2022 సివిల్ సర్వీసెస్‌ల్ 94వ ర్యాంక్ సాధించడం జరిగింది. 2018లో ఇండియన్ కార్పొరేట్‌లా సర్వీస్‌కు ఎంపికై మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఆఫేర్స్‌లో అసిస్టెంట్ డైరక్టర్‌గా తెలంగాణ రాష్ట్రంలో పని చేయుచున్నాడు. ఆవులు సాయికృష్ణ మాట్లాడుతూ.. తన విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులకు, మినస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫేర్స్‌లో సినియర్స్‌కు, సహచరులకు, సారమిత విద్యాసంస్థలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. నేటి తరం విద్యార్థులు భిన్నంగా ఆలోచించి సాంప్రదాయేతర రంగాలలో రాణించడానికి ముందుండాలని తన అభిమతంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవుల సాయికృష్ణను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న తరుణంలో కార్యకర్తలు, పూర్వ ఆచార్యులు, పూర్వ విద్యార్థుల సహకారంతో 50 లక్షల ప్రణాళికతో నూతన భవన నిర్మాణం డిజిటల్ క్లాస్‌ల కోసం ఆధునీకరణ అనేక రకాల అభివృద్ధికై పనులు శరవేగంగా ముందుకు నడుస్తున్నాయి. పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు, డాక్టర్ల, కార్యకర్తల సహకారంతో 50 సంవత్సరాల క్రితం ప్రారంభమైన పాఠశాల వేలాది మంది విద్యార్థులకు చక్కటి తెలుగులో విద్యను అందించి వారు స్థిరపడే విధంగా ప్రణాళికలు చూపినప్పటికి గత ఆరు సంవత్సరాలుగా ఆంగ్ల మధ్యాన్ని నడిపిస్తూ, సమాజంలోని కార్పొరేట్ విద్యా వ్యవస్థను తట్టుకుని ఆచార్యులు శ్రమతో నిలదొక్కుతున్న విద్యాసంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం, ఇట్టి అభివృద్ధి పనుల కార్యక్రమంలో గూడ జగదీశ్వర్ శర్మతో పాటు విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి, సమితి అధ్యక్షులు ఆవాల రాజారెడ్డి, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏం సాధించారని శతాబ్ది ఉత్సవాలు

**- కేసీఆర్ పాలనలో ర్త్రాషం శతాబ్ది కాలం వెనకబాటు**

**- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు విస్మరించినందుకా....?**

**- మిగులు ర్త్రాషాన్ని అప్పుల ర్త్రాషంగా మార్చినందుకా...?**

**- మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న**

**- కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఇచ్చారా...?**

**- మిషన్ భగీరథతో రూ.40 వేల కోట్లు,యాద్రాది పవర్‌ప్లాంట్ ఏర్పాటు**

**- తెలంగాణలో పుట్టబోయే ప్రతి బిడ్డపై రూ.1.25 లక్షల**

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** నీళ్లు,నిధులు,నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో సిఎం కేసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాలలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి రూ.50 వేల కోట్లు ఉన్న అప్పు నేడు రూ.5.50 లక్షల కోట్లకు చేర్చి,తెలంగాణలో పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు.నీళ్లకు సంబంధించి,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్పా ఎక్కడ సాగు నీటి సౌకర్యం కల్పించారో చెప్పాలన్నారు.కేవలం జలాశయాలు నింపడం మినహాయించి,ఎక్కడ కూడా డిస్ట్రిబ్యూటరీ చానల్ల నిర్మాణం చేపట్టలేదన్నారు.ఇప్పటికీ ఎస్ఆర్ఎస్పీ,శ్రీశైలం,నాగార్జున సాగర్,జూరాల ప్రాజెక్టు,కృష్ణ,జలాలతో సాగు చేస్తున్నారు.విద్యుత్ వినియోగంతో అదనపు సాగు చేస్తున్నారు తప్పా కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరం కూడా సాగు కావడం లేదన్నారు.రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథ చేపట్టారని,ఇప్పటికీ 50 శాతం ఇళ్లకు కూడా నీరు అందడం లేదని,ఎక్కడైనా మిషన్ భగీరథ నీరు అందినా తాగేందుకు వినియోగించలేని స్థితిలో ఉన్నాయన్నారు. .కేవలం పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ద్వారా ఏ విధమైన పెట్టుబడి లేకుండా విద్యుత్ వినియోగం పొందే అవకాశం ఉంది.2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన పొందే అవకాశం ఉండగా,కేంద్రం సహకరించడం లేదంటూ,రాష్ట్ర ప్రజల హక్కులను పరిరక్షించలేకపోవడం సీఎం కెసిఆర్ అసమర్థత,వైఫల్యానికి నిదర్శనం కాదా అని,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 97000 ఉద్యోగాలు ఖాళీలు ఉండగా,పిఆర్సీ బిస్వాల్ కమిటీ గతేడాది 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని నివేదిక సమర్పించిందని గుర్తు చేశారు.ఉద్యోగ ఖాళీలు రెట్టింపు ఐతే ఉద్యోగాలు భర్తీ చేసినట్టా అని నిలదీశారు.గతేడాది అసెంబ్లీ



సాక్షిగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగమైనా భర్తీ చేశావా అని ప్రశ్నించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 1500 మందికి దళిత బంధు ఇచ్చేందుకు రూ.17,700 కోట్లు బడ్జెట్‌లో ఆమోదించినా ఒక్కరికీ కూడా దళితబంధు ఇవ్వలేదన్నారు.డబుల్ బెడ్‌రూం పథకాన్ని అటకెక్కించారు.2014లో డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల నిర్మాణ వ్యయం అంచనా వ్యయం వేశారని అన్నారు.ఇప్పుడు రూ.3 లక్షలకు కుదించారని విమర్శించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు.

**నాలుగేళ్లుగా బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేసింది శూన్యం..:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో పాటు,స్వయం ఉపాధి కింద ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సి ఉండగా,నాలుగేళ్లుగా యాక్షన్ ప్లాన్ అమలు నిలిచిపోయింది.మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు నా చేతుల్లో లేదు.కేంద్రం చేతుల్లో ఉంది. మైనార్టీలకు రిజర్వేషన్లు అమలుచేయడం మీ చేతిలో లేనప్పుడు మైనార్టీలకు నిధులు కేటాయించడం మీ చేతిలోనే ఉంది కదా మరి ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు.

**రాబోయే కాలంలో ఈ ప్రభుత్వాన్ని మార్చాలి...:** తెలంగాణ రాష్ట్రం ఏ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైందో ఆ ఆకాంక్షలు నెరవేర్చే లౌకిక తత్వానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఉద్ఘాటించారు.రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఏ ఏడాది నిధులు ఆ ఏడాదే ఖర్చు చేసేలా,బలహీన వర్గాలు,మైనార్టీల యాక్షన్ ప్లాన్ రూపొందించి,పేదరికాన్ని రూపుమాపే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా అర్హత ప్రాతిపదికన ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామో రాష్ట్రంలో ఇళ్లులేని నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేసే కార్యక్రమం రూపొందిస్తామని హామీ జీవన్‌రెడ్డి ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు వరం రైతు వేదికలు

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**

**గంగాధర ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతు వేదికలు రైతులకు వరం లాంటివని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లి , గర్శకుర్తి క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలను అదివారం ప్రారంభించి మాట్లాడారు. పల్లె పల్లెనా పల్లేర్లు మేరిసే నా తెలంగాణలో నా అని పాట పాడుకున్న రోజులని అన్నారు. నాడు వ్యవసాయాన్ని దండుగ అన్న ప్రభుత్వాలు ఉంటే నేడు వ్యవసాయాన్నే పండగల చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారు పోయారు కాని ఏ ముఖ్యమంత్రి దేశానికి అన్నం పెట్టే రైతును పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. నేడు రైతునే రాజును చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ఆనాడు షావుకారి దగ్గరికి వెళ్లి ఎరువులు విత్తనాలకు చేతులు చాపే రోజులవని అన్నారు. దేశంలో రైతుబంధు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అద్యక్షులు శ్రీరాం మధుకర్, నాయకులు సాగి మహిపాల్‌రావు, ఆకుల మదుసుదన్, ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.



# కార్యకర్తలే బిఆర్ఎస్‌కు కొండంత బలగం





## - దేశానికి పాఠాలు నేర్పిస్తున్న రాష్ట్రం తెలంగాణ
## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెగడపల్లి, ప్రభాతవార్త :** కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొండంత బలగం అని దేశానికి పాఠాలు నేర్పిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొప్పుల కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తలు కలిసి బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. బిఆర్ఎస్ ఎనిమిది సంవత్సరాల పాలనలో కేసీఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయన్నారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ పథకాలు ఆమలు చేస్తున్నామన్నారు. మరోసారి అధికారం బిర్ఎస్ పార్టీదే అని, కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించాలని కోరారు. 40 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులకు మూడు గంటల మాత్రమే విద్యుత్ అందించిందని, సీఎం కేసీఆర్ అధ్వర్యంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఏం చేసారో చెప్పాలని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు, కేంద్రంలో, మిగతా రాష్ట్రాలలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎందుకు ఆమలు చేయటం లేదన్నారు. ప్రజలు గమనించాలని, ప్రశ్నించే తత్వం రావాలని, గ్రామాలలో ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంకటేశ్ నేత, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రమణరావు, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లోక నిర్మల, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాయకులు తిర్మని నర్సింహరెడ్డి, తోట మోహన్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇరుగురాల ఆనందం, మేరుగు శ్రీనివాస్, మాదారపు కర్ణాకర్ రావు, బొమ్మెన స్వామి, రాజు అంజనేయులు, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, ఉప్పులంచ లక్ష్మణ్, అందె వెంకటేశం, సుంకరి మమత రవి, వెల్మ సత్యనారయణ రెడ్డి, సోల్లేటి సంతోష్, షేక్ షకీల్, నగావత్ తిరుపతి నాయక్, లోకేష్ యాదవ్, బోగ లక్ష్మీనారయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కేసీఆర్ బిఆర్ఎస్ విఫలం

## - తీగలగుట్ట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వం సహకరించాలి
## - కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ నార్త్ జోన్ ప్రధాన కార్యదర్శి కొమ్మెర రవీందర్ రెడ్డి




**కరీంనగర్ ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి, బీజేపీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, నార్త్‌జోన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కొమ్మెర రవీందర్‌రెడ్డి విమర్శించారు. భారతీయ జనతా నార్త్‌జోన్ కరీంనగర్ శాఖ కార్యవర్గ సమావేశం జోన్ ప్రధాన కార్యదర్శి కొమ్మెర రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని తీగల గుట్టలపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. తెలంగాణ ఉద్యమ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని, జ్రల కోసం అనునిత్యం ఆలోచన చేసే బీజేపీ మోడీ ప్రభుత్వం వైపు ప్రజలు చూస్తున్నారని తెలిపారు. నేడు బిఆర్ఎస్‌కు దీటుగా బీజేపీ అవతరించిందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి బీజేపీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 30 నుండి మహా సంపర్క్ అభయాన్ కార్యక్రమాలను నెలరోజులపాటు చేపడుతుందని పేర్కొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి లేక ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తుంటే ప్రభుత్వం ఈ విషయం తమకు పట్టదు అన్నట్టుగా మొండిగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. వెంటనే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వంతు సహాయ సహకారాలు అందించి, పనులు చేపట్టడానికి తగిన చర్యలు చేపట్టాలని ఈ సంరద్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కాశెట్టి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సుధాకార్ పటేల్, కైలాస నవీన్, చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ భూమయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుధాకర్, పైడి ప్రసాద్, శ్రీనివాస్, ఏన్నం శ్రీనివాస్, కందుకూరి వెంకటేష్ పాల్గొన్నారు.

# క్రీడాలు యువతను సన్మార్గంలో నడిపిస్తాయి

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల

**పెగడపల్లి, ప్రభాతవార్త :** క్రీడాలు యువతను సన్మార్గంలో నడిపిస్తాయని, గెలుపు ఓటములు యువకులు సమానంగా స్వీకరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో గత నెల రోజుల నుండి రమణరావు అభిమానుల అధ్వర్యంలో జరుగతున్న ఆర్ఆర్ పిపిఎల్ సిజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌లో 101 జట్లు పాల్గొనగా, ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్‌లో గంగాధర, పెగడపల్లి జట్లు తలపడగా గంగాధర జట్టు విజేతగా, పెగడపల్లి జట్టు రన్నర్‌గా నిలించింది. మంచి ప్రతిభ కనబరిచి గొల్లపెల్లి మండలంలోని రాఘవపట్నం జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలుగా నిలిచిన జట్లకు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేశ్ నేత బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపేందకు రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణరావు కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణరావు, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ నిర్మల, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇరుగురాల ఆనందం, గంద్ర ప్రవీణ్ రావు, గాజుల రాకేష్, నిర్వహకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



# అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఇంకా అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని తెలంగాణ స్టేట్ బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాం రాజయ్య ఒక ప్రకటన ద్వారా ఆవేదనను వ్యక్తం చేశారు. మండలంలోని తహసీల్దార్, ఎమ్‌పిడీవో, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాలు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని, కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజల సంక్షేమం దృష్ట్యా పక్కా భవనాలను నిర్మించాలని రాం రాజయ్య డిమాండ్ చేశారు.

# ప్రగతిని చాటేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు

## - ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయ సమావేశాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలి
## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ - వేడుకల నిర్వహణపై ముందస్తు సమావేశం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత జిల్లాలో అన్ని రంగాల్లో జరిగిన ప్రగతి చాటేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, డిసిపి, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని సాధించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకొని 10వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అన్నారు. నీటి పారుదల రంగంలో, విద్యుత్ రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని, పంజాబ్‌కు ధీటుగా నేడు తెలంగాణలో వరి సాగు జరుగుతుందని, భూములకు భారమైన స్థాయిలో వరి పంట పండుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వ వైద్య రంగంపై ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం అభివృద్ధి చేశామని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు, మాత శిశు సంరక్షణ ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, డయాగ్నోస్టిక్ హబ్, బస్తీ దవఖానాలు, పల్లె దవాఖానాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారమని, కెసిఆర్ కిట్, కంటి వెలుగు లాంటి అద్భుతమైన కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని అన్నారు. దశాబ్ది వేడుకల నిర్వహణపై ప్రతి మండల పరిధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశ నిర్వహణను రెండు రోజులలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర దశాబ్ది వేడుకలు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా మన తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలు ఘనంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. జడ్పి చైర్మన్ మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే సమావేశంలో దశాబ్ది వేడుకల నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకాని మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన కృషి ఫలితంగా అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా తెలంగాణ ఆవిర్భవించరిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి జరిగే దశాబ్ది వేడుకలను జిల్లా ప్రతి శాఖ నుంచి 2014 కంటే ముందు పరిస్థితి, ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు వివరాలతో నివేదిక రెండు రోజుల్లో సమర్పించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్‌లు మాట్లాడారు. అనంతరం 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది వేడుకలకు రోజూ వారిగా చేపటాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి వైభవ్ గైక్వాడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆర్డీఓలు వెంకట మాధవ రావు, వీరబ్రహ్మాచారి, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమీషనర్‌లు, తహాశీల్దార్‌లు, ఎంపిడిఓలు, జిల్లా అధికారులు తదితరులున్నారు.



# గుడుంబా పట్టివేత ఇద్దరిపై కేసు నమోదు

చొప్పదండి ప్రభాతవార్త:

కరీంనగర్ డిప్యూటి కమీషనర్ కెవిబి శాస్త్రీ, డిపిఇఒ శ్రీనివాసరావు ఎఇఎస్ మణెమ్మ ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సిఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడుంబా దాడులు నిర్వహించి ఆరు లీటర్ల నాటు సారాయితో పాటు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం గత కొద్ది కాలంగా చొప్పదండి పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా అమ్మకాలు జరుపుతున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు కరీంనగర్ డిస్ట్రిక్ట్ టాక్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో దాడులు నిర్వహించి సుమారు ఆరు లీటర్ల నాటు సారాయిని స్వాదీనం చేసుకుని చొప్పదండి పట్టణంలో ఉన్న బి. కొమురయ్య, పి. కొమురయ్య అనే ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నాటుసారా అమ్మిన, కొన్న రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే పిడి యాక్ట్ పెట్టడానికి కూడా వెనుకడుగు వేసేది లేదని అన్నారు. నాటుసారాయిని పెద్దపల్లి పోలీస్‌స్టేషన్ లిమిట్స్‌లో ఉన్నటువంటి బంజరుపల్లి తాండనుండి కొంతమంది అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. వారిపై నిఘా ఉంచామని త్వరలో వారిని పట్టుకుంటామని అన్నారు. ఒకసారి ఎక్సైజ్ నేరంలో పట్టుబడితే వారిని రిమాండ్ చేయడంతో పాటు సంబందిత ఎమ్మార్వో ముందు బైండోవర్ చేపిస్తున్నామని తిరిగి అదే వ్యక్తి ఎక్సైజ్ నేరాలలో పట్టుబడినట్లయితే ఆ వ్యక్తిపై ఆరునెలల వరకు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల నష్టపరిహారం కట్టిస్తున్నమని తెలిపారు. ఎవరైనా నాటుసారా అక్రమంగాఅమ్మిన కొన్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై శ్రీనివాస్, హెడ్‌కానిస్టెబుల్ మోసిన్, కానిస్టెబుల్ సందనవేణి కుమార్‌యాదవ్, కమల, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో మోసం...

-తూకంలో మోసాన్ని గుర్తించిన రైతులు

- పోలీసులకు ఫిర్యాదు

- వ్యాపారిపై కేసు నమోదు



చందుర్తి, ప్రభాతవార్త :

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. చందుర్తి మండలం మూడపల్లి అనుబంధ గ్రామం గోస్కులపల్లిలో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యాపారి కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. ప్రభుత్వం మద్దతు ధర 2060 ఇస్తుండగా షరతులు విధించడంతో రైతులు దళారులను ఆశ్రయించి విక్రయిస్తున్నారు. గ్రామానికి చెందిన పుల్కం సత్తయ్య అనే రైతు తాను పండించిన వరి ధాన్యాన్ని ఆదివారం శ్రీనివాస్‌రెడ్డికి విక్రయించగా కిలోల బాట్లు ద్వారా బస్తా 40 కిలోలకు తూకం వేయగా ఒక్కొక్క సంచిలో మూడు కిలోలకు పైగా అదనంగా తూకం వేయడంతో రైతులకు అనుమానం వచ్చి ఎలక్ట్రానిక్ తూకం పైన తూకం వేయడంతో బండారం బయటపడింది. ఒక్క సంచి పై మూడు కిలోలు అదనంగా తూకం వేయడంతో ఆగ్రహించిన రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు ధాన్యం వాహనాన్ని, మోసానికి ఉపయోగించిన తూకం బాట్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి మోసానికి పాల్పడ్డ శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.

# అమెరికా అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా వాసీ వంశీకృష్ణ



చొప్పదండి ప్రభాతవార్త:

అమెరికాలో ఈ నెల 21 నుండి 25 తేది వరకునిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో కరీంనగర్ జిల్లా వాసీ వంశీకృష్ణ పాల్గొని సిస్టం ఆన్‌చ ఇప్, నెట్వర్క్ అన్ చిప్, అండ్ మల్టీకోర్ సిస్టమ్స్ అనే అంశంపై మాట్లాడి ప్రశంసలు అందుకున్నట్లు శ్రీచైతన్య పిజి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ తెలిపారు. తన కుమారుడు వంశీకృష్ణ అమెరికా అంతర్జాతీయ సదస్సులో మాట్లాడే అవకాశం లభించినందుకు గర్వంగా ఉందని అన్నారు. మన తెలుగు ప్రతిభను అమెరికాలో వినిపించినందుకు పలువురు ఆయన మాట్లాడిన తీరుపై ప్రశంసజల్లులు కురిపించగా ఆయనను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనిల ప్రముఖులు, వక్తలు, మేదావులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణాలను పూర్తి చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్‌పనులను మధ్యలోనే ఆపివేసినారని వాటి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్ అన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇంతవరకు పట్టాలను కూడా అందించలేదని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలకే డ్రా తీసి లబ్దిదారులను ఎంపిక చేశారని అన్నారు. తక్షణమే పనులు చెపట్టి లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం కేటాయించకుంటే ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు.



# విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటే గురువులకు ఆనందం

- వివేకానంద విద్యా సంస్థల ఆదినేత పి. లక్ష్మారెడ్డి



గంగాధర ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలలో ఉంటే గురువులకు ఆనందంగా ఉంటుందని వివేకానంద విద్యా సంస్థల అదినేత లక్ష్మారెడ్డి అన్నారు. 1999-2000 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతూ పాఠశాలలో చదివి మంచి స్థానంలో ఉన్నందుకు గర్వంగా ఉందని అన్నారు. చిన్ననాటి జ్ఞాపకలు గుర్తు చేసుకుంటూ, ఆనందంగా గడిపారు. అనంతరం గురువులను సన్మానించారు. రోజు అంతా సంతోషంతో గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాపకులు జి. అనంతరెడ్డి, ఉషారాణి, నర్సింగరావు, అద్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులు పురస్కారాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు వెంకట్ ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో గంప వజ్రమ్మ విద్య పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 10 జిపిఎ సాధించిన తోట కీర్తన చిల్ల సంజన విద్యార్థులకు గోల్డ్ మెడల్‌తో పాటు మూడువేలరూపాయల నగదును అందించగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్‌కు జ్ఞాపికను అందించి ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు అత్యున్నత విద్యా ప్రమాణాలను సాధించడం ఆనందంగా ఉందని అందుకు సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీ కాంత్



పెద్దపల్లి, ప్రభాతవార్త,

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీ కాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులా దోపిడీ చేస్తూ విద్యార్థులకు చదువును అమ్ముకుంటూ వారికి చదువు దూరమయ్యే విధంగా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నాయని అన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారని, ట్యూషన్ ఫీజుల పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారని, దీని నియంత్రణ ఉంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాల ప్రశాంత్, సీపల్లి రవీందర్, ఆర్ల సందీప్, రామగల సురేష్, సాగర్ తదితరులున్నారు.

# సర్పంచ్ దేవేందర్ స్వంత నిధులతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

ముస్తాబాద్, ప్రభాతవార్త,

మండలంలోని సేవాలాల్ తండాలో గల సేవాలాల్ మహరాజ్ గుడి వద్ద మోర్రాపూర్ సర్పంచ్ దేవేందర్ సుమారు లక్ష రూపాయల వరకు స్వంత నిధులు వెచ్చించి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం అవసరమైన విద్యుత్ లైన్ విషయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని దేవేందర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను జడ్పిటిసి గుండం నర్సయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కిషన్ రావు, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, బైతి నవీన్, స్థానికులు పలువురున్నారు.

# కార్మిక వర్గానికి తీరని అన్యాయం తలపెట్టిన జాతీయ సంఘాలు

**- జాతీయ సంఘాలవి ఓటు బ్యాంక్ రాజకీయాలు**
**- టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉన్న యావత్ దేశ బొగ్గు గని కాఇర్మక వర్గానికి జాతీయ సంఘాలు అటు ప్రభుత్వంతో, ఇటు కోల్ ఇండియా యాజమాన్యంతో చేతులు కలిపి తీరని అన్యాయాన్ని తలపెట్టాయని ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా ఎఐటియుసి, సిఐటియు, బిఎంఎస్, ఐఎన్‌టియుసి నాయకులు సింగరేణిలో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత అనేక వేజ్‌బోర్డుల సందర్భంగా వేతనాల పెరుగుదల సమరశీల పనోరాటాలు చేసిన ఘనత ఇక్కడి కార్మిక వర్గానికి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఏ తరహా పోరాటాలకైనా సిద్ధంగా ఉన్న కార్మిక వర్గం చైతన్యంపై నీళ్లు చల్లి, లొంగు బాటు ఒప్పందాలు చేసకోవచ్చిందని ఆయన జాతీయ కార్మిక సంఘాల నేతలను ఉద్దేశించి అన్నారు. వారు చేసిన ద్రోహం కార్మిక వర్గం గ్రహించకుండా ఉండేం దుకు ఇది చారిత్రాత్మకమైన ఒప్పం దమని, గనులలో సంబురాలు, గేట్ మీటింగ్‌లు నిర్వహించడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. వేతన ఒప్పందం పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగలేదని అంటున్న సంఘాలను టార్గెట్ చేస్తూ కొందరు జాతీయ సంఘాల నేతలు అహంకార పూరిత ప్రకటనలు గుప్పించడం సరికాదని అన్నారు. మోసపూరితమైన జాతీయ కారి మక సంఘాలు గనులపైకి వస్తే వారిని నిలదీయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశంలో 11వ వేజ్‌బోర్డు, సంఘటన నిర్మాణాల ఏజెండాలపై చర్చించి తీర్మాణాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.నరేష్‌తోపాటు రాష్ట్ర కమిటీ నాయకులు ఎస్.మల్లేష్, సంతోష్, ఎం.కొమురయ్య, ఎన్‌సి బాబు, ఎండి.యూసుఫ్, మొండన్న, ఎ.చంద్రయ్య తదితరులున్నారు.

# దుక్కులు దున్నుడు మొదలైనా.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడిగాపులు

**- వరి నాట్లకు సిద్ధమయ్యే వేళ.. పెట్టుబడి కోసం రైతులకు తప్పని అప్పుల తిప్పలు**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రోహిణీ కార్తె మొదలై రైతులు దుక్కులు దున్నుకుంటున్న సమయంలో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్ల రాశుల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం తరలించడానికి లారీల కొరత ఓ వైపు, మరో వైపు హామాలీల కొరత, రైస్ మిల్లర్ల ధాన్యం కోతల పేరుతో త్వరగా అన్‌లోడ్ చేసుకోకపోవడం లాంటి సమస్యలన్ని వెరసి రైతులు వరి నాట్లకు సిద్ధం చేసుకునే సమయం ఆసన్నమై పెట్టుబడులు అవసరం పడే పరిస్థితిలో ధాన్యం అమ్ముడు పోక పెట్టుబడి అప్పుకోసం చేతులు చాస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు పడిగాపులు కాస్తూ ఎదురు చూపులు చూస్తున్నారు. అధికా రులు స ్పందించి త్వరత్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించి, రైతులకు సాంత్వన కలిగించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా, వరి సాగు పెరిగి అధిక దిగుబడి పెరగడంతోనే ఈ సమస్య ఉత్పన్న మైందని, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ముగిశాయని, వారం, పది రోజుల్లోపు దాదాపు అన్ని కొనుగోలు సెంటర్లలో కొనుగోళ్లు ముగుస్తాయని ప్రజాప్రతినిధులు తెలుపుతుండగా, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి త్వరగా ధాన్యం కొనుగోలు ముగిసేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



# తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం వినతి సమర్పించారు. పార్లమెంట్ నూతన భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని, గిరిజన మహిళా, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని, పార్లమెంట్‌లో రాజదండాని ప్రతిష్ఠించరాదని ఈ సందర్భంగా గొర్రె రమేష్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, కన్నం భాను చందర్, కొయ్యడ శివరాం, జక్కం కవిత, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, మాటేటి లక్ష్మి, పెళ్లి కుమారి, ఆరుమల్ల సుగుణ రాజేశ్వరీ, మల్లమ్మ, అరుకటి పద్మ, రాగల సునీత, కాదాసి సాయి తేజ, హనుమంతు, చెరుకు పైడి, మోతే లక్ష్మి, కొమురరయ్య, కొండ సంపత్, హేమంత్, రాజ్‌కుమార్, జి.అఖిల్ వర్మ తదితరులున్నారు.

# లింగాపూర్‌లో ముగిసిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

**- అమ్మవారికి బోనం సమర్పించిన జడ్పిటిసి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత వారం రోజులుగా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూలక్ష్మి శ్రీ లక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు ఆదివారం పోచమ్మ కొలుపు సందర్భంగా గ్రామ ప్రజలంతా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి గ్రామ మహిళా మణులతో బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్ల మధ్య ముందుకు సాగి అమ్మవారికి బోనం సమర్పించారు. గ్రామ ప్రజలంతా చల్లగా, పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాదలని, ఆ అమ్మవారి ఆశీస్సు లు గ్రామ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని వేడుకున్నారు. వారం రోజుల పాటు విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినందుకు గ్రామ ఉత్స వ కమిటీ సభ్యులను సంధ్యారాణి అభినందించారు. విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి సహకరించి కందుల సంధ్యారాణి పోచం దంపతులను ఉత్స వ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.






# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నగదు అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ ఐదు వేల పదహారు రూపాయలు గుడి నిర్మానానికి తనవంతు సహాయంగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, కోల విజయ్ గౌడ్, ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ ద్వారా దేవాలయ కమిటీకి అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన చిలుక సతీష్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గౌడ సోదరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు, పద్మ నేత్రం పత్రికా సంపాదకులు ఎలిగేటి శంకర్ పద్మశాలి గత బుధవారం అనారోగ్యంతో తన కూతురి పెండ్లి రోజున మరణించాడు. శంకర్ ఆరోగ్యం మెరుగుపడటానికి వారి కుటుంబ సభ్యులు ఆసుప్రతిలో లక్షలు వెచ్చించి వైద్యం అందించిన శంకర్ ప్రాణాలను వారు కాపాడుకోలేకపోయారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న యైటింక్లయిన్‌కాలనీకి చెందిన అభయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు, పద్మశాలి నాయకులు వెల్ది కవిత అనంత రాములు దంపతులు ఆదివారం శంకర్ స్వగృహాన్ని సందర్శించి, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి వార్త పత్రిక ఎడిటర్ మాటేటి శ్రీనివాస్, శంకర్ కుటుంబ సభ్యులు సతీమణి వాణి, కూతురు, అల్లుడు ప్రతూ ్యష సంతోష్, కుమారుడు ఎలిగేటి ప్రణయ్, అన్నదములు ఎలిగేటి జనార్ధన్, మల్లేశం, ఆనందం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బదిలీపై వెళ్తున్న హెచ్ఓడికి ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 ప్రాజెక్ట్‌లో గల ఇఅండ్ఎం సెక్షన్‌లో హెచ్ఓడిగా విధులు నిర్వహిస్తున్న మాధవ నాయక్ మణుగూర్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆర్జీ 2 ఏరియా ఎసీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆఫీస్‌లో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికను అందజేశారు. సంఘం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు ఇరుగురాల శ్రీనివాస్, క ఓశాధికారి ఈదునూరి మహేందర్, సలహాదారులు జాడి వెంకన్న, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ అరుకాల శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో ఏండ్లు గడుస్తున్న పరిష్కారం కానీ డ్రైనేజీ హోల్ సమస్య

- వినూత్న రీతిలో కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన రేణుక శివ కుమార్ గౌడ్




**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని 22వ వార్డులోని పాత గ్రేన్ మార్కెట్ ఏరియా సమీపంలో గల మూడు రోడ్ల కూడలీలో అత్యంత ప్రమాదకరమైన డ్రైనేజీ హోల్ సమస్య 3 సంవత్సరాలు అవుతున్న మున్సిపల్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం వారు వినూత్న రీతిలో కండ్లకు గంతలు కట్టుకుని ప్లే కార్డులతో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.... డ్రైనేజీ సమస్య వలన వాహందారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చుట్టుపక్కల గల ఇండ్లలోకి చిన్న వర్షం వచ్చిన డ్రైనేజీ నీరు ఇండ్లలోకి చేరడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కాబట్టి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని శాంతియుతంగా కండ్లకు గంతలు కట్టుకుని ప్లే కార్డులతో నిరసన తెలిపారు. మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు విన్నవించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఈ నెల 30 న చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు సంబంధించిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారని ఆనందరావు బాధ్యులు రాచమడుగు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారంలో విలేకరులతో మాట్లాడుతూ దగ్గు,దమ్ము,పక్షపాతం,కంటి చెవి ముక్కు,గొంతు నరాల వ్యాధులు కిడ్నీ గుండె ఆర్షమొలలు చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ వెంట రేషన్ కార్డు తీసుకోని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడ కొండల్‌రెడ్డి,బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్‌లు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ స్పెషల్ కో ఆర్డినేటర్ గా సజ్జు నియామకం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ యువ శక్తిని మేల్కొల్పే విధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోతున్న రాజీవ్ గాంధీ క్విజ్ కాంపీటిషన్ కు హుజురాబాద్ నియోజకవర్గానికి క్విజ్ కాంపిటీషన్ స్పెషల్ కో ఆర్డినేటర్ గా జమ్మికుంట పట్టణానికి చెందిన సజ్జాద్ మొహమ్మద్ ను తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 7661899899 అనే నంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా లింక్ వస్తుందని, ఈ లింకులో రిజిస్ట్రేషన్ చేసుకునే చివరి తేది జూన్ 17 సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని, జూన్ 18వ తేది ఆన్‌లైన్‌లో ఈ పరీక్షను నిర్వహించడం యువకులంతా ఈ యొక్క ప్రతిష్టాత్మకమైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 44 బహుమతులను గెలుపొందిన వారికి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి బహుమతి లాప్ టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతి ట్యాబ్ ప్రతి నియోజకవర్గానికి ఒక మహిళా టాపర్ కు స్పెషల్ గిఫ్ట్‌గా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, పది స్మార్ట్ వాచ్‌లు, 10 ఇయర్ బర్డ్స్, పది హార్డ్ డ్రాప్స్, 10పవర్ బ్యాంకులను బహుకరించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## 15వ వార్డు అధ్యక్షునిగా పాతకాల ఓదెలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల రమేష్ అధ్యక్షతన 15వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పాతకాల ఓదెలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా బిల్లడి శ్రీపాత్ రెడ్డి, యూత్ అధ్యక్షులుగా తనుగుల రాకేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా పాతకాల అనిల్, బిల్లాడి రాజశేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షులు మిరుపల తిరుపతి రావు, పార్టీ సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించాలని తెలంగాణ తల్లి చిత్రపటానికి వినతి పత్రం



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఉద్యమకారులను జూన్ 2న సన్మానం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఫోటోకి వినతి పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ రథసారధి సిఎం కేసీఆర్ తెలంగాణ కోసం రాత్రనక పగలనకా పని చేసిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని దశాబ్ది వేడుకల్లో ఉద్యమకారులను భాగస్వామ్యం చేయాలని, రాష్ట్ర కోసం కష్టపడే ప్రతి ఉద్యమకారునికి జూన్ 2న సన్మానం చేయాలని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ఉద్యమకారులతో కలిసి తెలంగాణ తల్లి ఫోటోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, బోయిని చీరాలు, ముద్దుల శంకర్, తుంగాని అశోక్, తోట రాజ్ కొమురయ్య, మామిడి శంకరయ్య, బండి శ్రీనివాస్, పోచమలు, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖనిలోని సెక్రేడ్ హార్ట్ హైస్కూల్‌లో 1982-83 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుంటూ పలకరించుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సహాల నడుమ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఎవరెవరు ఏఏ రంగాల్లో స్థిర పడ్డారో తెలియజేసుకున్నారు. ఆనాడు విద్యాబుద్ధులను నేర్పిన గురువులు శాంత కుమారి, ఆండాల్, క్లైమెంట్ కృపాకరంను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆట పాటలతో సాయంత్రం వరకు గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రేగటి రాజేశం, ఎన్.నీతుదత్తా, స్వరూప, గుండోయిన అజయ్ యాదవ్, శ్రీనివాస్, చల్లా ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జంగా కొమురయ్య ఇటీవల పిడుగు పడి మృతి చెందాడు. ఆదివారం గొర్రెల కాపరి జంగా కొమురయ్య కుటుంబ సభ్యులను సమాజ్వాద్ పార్టీ రాష్ట్ర కోశాధికారి మేకల కృష్ణ యాదవ్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్,జూలపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఉన్నారు.

## గీతా కార్మికుల ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
టిసిఎస్‌టిఎఫ్‌టి గీత కార్మిక సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ మనిషా రాథోడ్ తెలిపారు.సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు.సొసైటీ సభ్యులు పేరు తండ్రి పేరు పుట్టినరోజు ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నంబర్ ,ఐడీ కార్డు నెంబర్, కులము ఇంటి నంబరు, ఊరు పేరు,మండలం పేరు ,నామిని పూర్తి వివరాలు ఈ నెల 29 లోగా పెద్దపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## గోదావరిఖనిలో ఎస్ఐసిసిఎ సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సిలో సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ (ఎస్ఐసిసిఎ) సమావేశం ఆదిఆరం జరిగింది. సింగరేణిలో ఎస్ఐసిసిఎను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో సింగరేణి అన్ని డివిజన్లలో పని చేస్తున్న మినిస్టర్ రియల్ స్టాఫ్ క్లరికల్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లరికల్ ఉద్యోగులు తమకు ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా ఎస్ఐసిసిఎ ఎలా ముందుకు తీసుకెళ్లాలని అని వక్తలు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో అన్ని డివిజన్ల నుంఇ 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పోషన్న, సారంగపాణి, బొల్లం మధు, శ్రీనివాస రావు, దుర్గాప్రసాద్, కృష్ణమూర్తి, నూనె శ్రీనివాస్, రాజ్‌కుమార్, ముస్కె సమ్మన్న, ఎస్.లావణ్య, పద్మ తదితరులున్నారు.

# మున్నూరుకాపుల అభివృద్ధికి సహకరిస్తా

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
మున్నూరుకాపులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి వారి అభివృద్ధికి సహకరిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం తిప్పన్నపేట్ గ్రామ శివారులో రూ.30 లక్షల నిధులతో చేపట్టనున్న మున్నూరుకాపు కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్‌లు శంకుస్థాపన చేశారు.అనంతరం బిఎల్ఎన్ గార్డెన్‌లో జరిగిన మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా,ఉచిత కరెంటు వంటివి అమలు చేస్తున్నారని,వీటి ఫలాలు వ్యవసాయం పైనే ఆధారపడిన మున్నూరుకాపులకు ఎక్కువ దక్కుతున్నా యన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మున్నూరుకాపులకు తగిన గుర్తింపు నిస్తున్నారన్నారు.హైదారాబాద్‌లో మున్నూరు కాపు సంఘ భవనానికి 5 ఎకరాలతో పాటు నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.జిల్లాలోని మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య,రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్,జిల్లా అధ్యక్షుడు బాధినేని రాజేందర్,నిర్మాణ కమిటీ అధ్యక్షులు రాజ్‌కుమార్,కార్యదర్శి తోట మల్లికార్జున్,అర్బన్ ఎంపిపి ములాసపు లక్ష్మి,తిప్పన్నపేట్ సర్పంచ్ రౌతు జయ,జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్, కూసరి అనిల్,సమిండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
మండలంలోని తాడికల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా సమన్వయ కర్త శ్రీనివాస్ రూ. 5వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... పద్మశాలి కుటుంబాలకి ఎవరైనా ఆకాల మరణం చెందితే రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ, మండల కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, సభ్యులు కోటేశ్వర్, ఉషకోయిల మహేష్, కూరపాటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఇద్దరికి గాయాలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఇద్దరికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కామెరా నారాయణ అనే వ్యక్తి తన ఇంటి వద్ద రేకుల షెడ్డు నిర్మాణం చేస్తుండగా ప్రమాదవశాత్తు రేకుల షెడ్డు వేస్తున్న గంగాధర మండలం వడ్డారం కు చెందిన రామగిరి శ్రీనివాస్, శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన నేరెళ్ళ సాయి కుమార్ అనే ఇద్దరు వ్యక్తులకు ఇంటి పై ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ కు ప్రమాదవశాత్తు షాక్ రావడంతో 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.



## గొర్రెల పంపిణీపై అధికారులకు అవగాహన



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
రెండో విడత గొర్రెల పంపిణీతో భాగంగా ప్రొక్యూర్‌మెంట్ అధికారులుగా నియమితులైన జిల్లా స్థాయి అధికారులకు శనివారం అవగాహన కల్పించినట్లు పశుసంవర్ధక శాఖ ఇంచార్జ్ డిడి గోపాల కృష్ణ తెలిపారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఓ అంగడిలో గొర్రెలకు సంబంధించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.గొర్రెల ఆరోగ్యం,మేలు జాతి గొర్రెల ఎంపిక,వ్యాధి లక్షణాలు,గొర్రెల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మాతృమూర్తి మిడిదొడ్డి లక్ష్మి నర్సమ్మ గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న బిజెపి హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బిజెపి నేత ఉడుత కుమార్ లు ఆ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యుల మృతికి గల కారణాలను తెలుసుకుని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## కుల సంఘ భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల హామీ

**ధన్యవాదాలు తెలిపిన మాల మహానాడు అధ్యక్షులు కడారి రమేష్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం మాల మహానాడు అధ్యక్షులు కడారి రమేష్ ఆధ్వర్యంలో కులస్తులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలిసి కమ్యూనిటీ హాల్,ఫంక్షన్ హాల్ మంజూరు చేయాలని మంత్రిని కోరగా,మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కులసంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు రాఘవపట్నం గ్రామ మాల మహానాడు కులసంఘ సభ్యుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య,పబ్బ బీరయ్య,మురళి,బొమ్మెళ్ల బీరయ్య,శ్రీనివాస్,రాజుల జనార్ధన్,కడారి రాజేంధర్,రాజు,కారంగుల అభిషేక్,మాల మహానాడు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లిలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయించు సదాశివ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి ఆటో డ్రైవర్లకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్ గుప్త తాళ్లపల్లి సత్తయ్య కేశవ్ కూస వినోద్ కొండ స్వామి,మెకినపల్లి నరసయ్య,రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేటలో పెద్దమ్మ బోనాలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేటలో గ్రామంలో పెద్దమ్మ బోనాలను ఆదివారం ముదిరాజ్ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బోనాలతో వెళ్లి పెద్దమ్మ గుడిలో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగంటి మల్లేషం పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

## - ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని తెదేపా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబుగౌడ్ అన్నారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని తెదేపా కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత ఎన్టీఆర్ అన్నారు. తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసానికి, ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ మారుపేరన్నారు. రాజకీయ పార్టీని ప్రారంభించి తొమ్మిది నెలల్లో అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. అణగారిన వర్గాలు, వెనుకబడిన వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని, ముఖ్యమంత్రిగా ఆయన పాలన ఎందరికో మా.ర్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ ఎన్నటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా



నిలిచిపోతారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరీశంకర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్‌గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, గిన్నె రవీందర్, శంకర్, రాజేశం, రాహుల్, చరణ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదు.

**ధర్మపురి,ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వచ్చిన హామీలను నెరవేర్చడం లేదని,రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ ప్రోగ్రాంను ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జీవన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు అందరూ అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే క్వింటాళు వరిధ్యానానికి రూ.2500/- అందిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులు పండించిన వరిధాన్యాన్ని విక్రయించాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ,ఆర్థికంగా సైతం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్మపురి మండలంలోని గాదెపల్లిలో గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించినప్పటికీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.ప్రభుత్వం దళితులను దళితబంధు అందిస్తున్నామని చెప్పుతున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన



వారికి మాత్రమే దళితబంధు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తండబోయిన శ్రీకాంత్,బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్,సంగనపట్ల దినేష్,వేముల సుభాష్,ముస్కు నిశాంత్‌రెడ్డి,బుర్ర రాములుగౌడ్,ఆవుల శ్రీనివాస్,కుంట సుధాకర్,రవీంధర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...

**చందుర్తి, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి(నెంబర్) వెంకటి ఆధ్వర్యంలో తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. పేదలకు కూడు, గూడు అందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రాజయ్య, రవి, దేవరాజం, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన కుసుంబ జనార్ధన్ అగ్రహారం దేవస్థానం రోనోవేషన్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కాగా ఆదివారం ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే ఐజేయూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లాండే ప్రసాద్‌ను కూడా ఆర్యక్షత్రియ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్య క్షత్రియ యూత్ అధ్యక్షులు మొకిలె విజేందర్ మాట్లాడుతూ ఆర్య క్షత్రియ కుల బాంధవులు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముఖరా కే గ్రామం సందర్శన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పాలకవర్గం ఎంపీపీ తోట నారాయణ,ఎంపీడీవో నీరజ అధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు సాధించిన జిల్లా అదిలాబాద్ ముఖరా కే గ్రామన్ని అదివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీపీ అ గ్రామంలో పలు పనులను పరిశీలించి ముఖరా కే గ్రామ సర్పంచ్ మీనాక్షి గాడ్గే గ్రామంలో అభివృద్ధి చేసిన పనులను వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలింగారెడ్డి,ఉపసర్పంచ్



ముస్తాఫా,కార్యదర్శి నరేష్,కో ఆప్షన్ సభ్యులు, వార్డుసభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలి: ఎంసిపిఐ(యూ)

**మిర్యాలగూడ రూరల్, మే 28 ప్రభాతవార్త**



జూన్ 4,5,6 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించతల పెట్టిన ఎంసిపిఐయూ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలని అదివారం మిర్యాలగూడల మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎంసిపిఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి గోపి, ఎంసిపిఐ(యూ) పోతుగంటి కాశి, రామాంజి జ్యోతిలు మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు దోపిడి అవినీతి ప్రజావ్యతిరేక శక్తులను గడగడలాడించిన విప్లవ పోరాట పురిటిగడ్డ నర్సంపేటలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలునాయక్, అమని, సుకన్య, మౌనిక, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబావి గ్రామంలో బోరు, మోటారు వేయించిన ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 28 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గత కొన్ని నెలలుగా నీటి ఎద్దడి ఏర్పడి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కనే ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయాన్ని కొండ ‍మల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డికి ఎంపిటిసి రమావత్ రాణిరాజు నాయక్, డా.ఏరుకొండ రాము తెలపడంతో వెంటనే స్పందించిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆదివారం కొత్త బావి గ్రామంలో సొంత డబ్బులతో బోరు వేయించి మోటారు ఇప్పించారు.



అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సాధక బాధకాలను తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. వేసవిలో నీటి సమస్యతీర్చిన ఎంపిపి దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రమావత్ రాణి రాజు నాయక్, జగన్ నాయక్, మాజీ ఎంపిటిసి పిల్లి రామస్వామి, డాక్టర్ ఏడుకొండ రాము, ఏకుల సురేష్, మంగ్యానాయక్, మహేందర్, కార్తీక్, పిల్లి కృష్ణ, దాసరి మల్లయ్య, జాల సత్తయ్య, మార్గం శ్రీను, పిల్లి వెంకటయ్య, పిల్లి శ్రీను, పల్లి విష్ణు, రామలింగం, జాల మహేష్, కనకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు స్ప్రింగ్ కిట్ల అందజేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కరాటే అసోసియేషన్ మెట్‌పల్లి కరాటే శిక్షకులు వంశీనాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని కుంటసింగ్ కుంటా పార్క్‌లో నిర్వహించిన కరాటే స్ప్రింగ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో విరాళ దాత లక్ష్మి జువెల్లరీ నిర్వహకులు ఇల్లెందుల రవి-లలితల వారి చేతుల మీదుగా విద్యార్థుల, తల్లిదండ్రుల సమక్షంలో కరాటే పోటీల నిమిత్తం అవసరమగు స్ప్రింగ్ కిట్‌ను మాస్టర్ వంశీనాయుడు, జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీన్‌కుమార్‌లకు ఆదివారం అందజేశారు. అలాగే విద్యార్థులకు బెల్టులను,ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కరాటే కళను ప్రోత్సాహించి పోటీలకు అవసరమన కిట్‌ను విరాళంగా అందించిన ఇల్లెందుల రవి-లలిత, ఆల్ రౌండర్ గంగాధర్‌లను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు వంశీనాయుడు, ఆల్ రౌండర్ గంగాధర్, విరాళ దాత రవి-లలిత, శివ, అరుణ్, సురేందర్, మహిళ కరాటే కోచ్ మాస్టర్ విశాల, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలి: ఎంసిపిఐ(యూ)

మిర్యాలగూడ రూరల్, మే 28 (ప్రభాతవార్త)




జూన్ 4,5,6 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించతల పెట్టిన ఎంసిపిఐయూ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలని ఆదివారం మిర్యాలగూడల మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎంసిపిఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి గోపి, ఎంసిపిఐ(యూ) పోతుగంటి కాశి, రామాంజి జ్యోతిలు మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు దోపిడి అవినీతి ప్రజావ్యతిరేక శక్తులను గడగడలాడించిన విప్లవ పోరాట పురిటిగడ్డ నర్సంపేటలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలునాయక్, అమని, సుకన్య, మౌనిక, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ గురించి ప్రస్తావించే స్థాయి మీకు లేదు

## -కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఇందిరాగాంధీ గురించి ప్రస్తావించే స్థాయి తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు కెసిఆర్, అర్వింద్ కేజ్రీవాల్, భగవత్ సింగ్‌లకు లేదని కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, ధీర వనిత, ఉక్కు మహిళ ఇందిరాగాంధీతో ప్రస్తుత ప్రధాని మోడిని పోల్చడం అత్యంత హేయమైన చర్య అని తెలిపారు. ఇందిరాగాంధీ దేశ ప్రజల శ్రేయస్సు కోసమే ఎమర్జెన్సీని తేవడానికి గల కారణాలను గమనించిన దేశప్రజలు కూడా అట్టి ఎమర్జెన్సీని స్వాగతించిన విషయాన్ని గుర్తుకు చేశారు. ముగ్గురు ముఖ్యమంత్రులు వారి వారి అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి కేసుల నుండి వాళ్ళను వాళ్ళ కాపాడుకోవడానికి ప్రధాని మోడీని ఈ విధంగా ప్రసన్నం చేసుకోవాలనే ఆంశం కోసమే ప్రగతి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారాని తెలిపారు. లిక్కం స్కాంలో ఇరుకున్న కేజ్రీవాల్, పీకల్లోతు అవినీతిలో ఇరుకున్న కల్వకుంట్ల కుటుంబాలు ఉక్కు మహిళ ఇందిరాగాంధీ గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రపంచం మొత్తంలో మోడిని మించిన అవినీతి వరుడు మరొక్కరు లేరని అలాంటి అవినీతి వరుడైన మోడీని ఇందిరాగాంధీతో పోల్చడం సిగ్గుచేటని తెలిపారు. కెసిఆర్ ఈ రోజు అనుభవిస్తున్న హోదా, పదవులు అన్ని కూడా కాంగ్రెస్ ప్రసాదించిన భిక్ష అని అది మరిచిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడంతోనే నేడు రాజభోగాలు అనుభవిస్తూ ఆధికార మదంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే తెలివిపరులు, ఆలోచనాపరులు అయిన తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడించి ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలా ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, ఇబ్రహీంపట్నం మండల యువజన కా ంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి చైతన్య, డా.మధుసుధన్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తబావి గ్రామంలో బోరు, మోటారు వేయించిన ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి, మే 28 (ప్రభాతవార్త)



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గత కొన్ని నెలలుగా నీటి ఎద్దడి ఏర్పడి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కనే ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయాన్ని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డికి ఎంపిటిసి రమావత్ రాణిరాజు నాయక్, డా.ఏరుకొండ రాము తెలపడంతో వెంటనే స్పందించిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆదివారం కొత్త బావి గ్రామంలో సొంత డబ్బులతో బోరు వేయించి మోటారు ఇప్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సాధక బాధకాలను తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. వేసవిలో నీటి సమస్యతీర్చిన ఎంపిపి దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రమావత్ రాణి రాజు నాయక్, జగన్ నాయక్, మాజీ ఎంపిటిసి పిల్లి రామస్వామి, డాక్టర్ ఏడుకొండ రాము, ఏకుల సురేష్, మంగ్యనాయక్, మహేందర్, కార్తీక్, పిల్లి కృష్ణ, దాసరి మల్లయ్య, జాల సత్తయ్య, మార్గం శ్రీను, పిల్లి వెంకటయ్య, పిల్లి శ్రీను, పల్లి విష్ణు, రామలింగం, జాల మహేష్, కనకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్ఎంపి, పిఎంపిలు అందించే సేవలు ముఖ్యమైనవి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

వైద్యం నిమిత్తం అవసరమైన సమయంలో గ్రామాల్లో ప్రజలకు ఆర్ఎంపి పిఎంపిలు అందించే సేవలు ముఖ్యమైనవి ఇబ్రహీంపట్నం ఎస్సై తెలిపారు.ఆదివారం ఆర్ఎంపి, పిఎంపిల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలంలో అవగాహన సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా డా.అవినాష్‌రెడ్డి, ఎండిడి ఎం న్యూరో పిజిషియన్ , ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమసాగర్‌లు ముఖ్యఅతిథులూ హాజరయ్యారు. ఈ మేరకు డా.అవినాష్‌రెడ్డి బ్రెయిన్‌స్ట్రోక్‌పై , పెరాలసిస్‌పై, ఎల్‌పోర్‌ఎల్‌పై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఎస్సై మాటాల్డుతూ గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపిలు ఎమర్జెన్సీ సమయంలో ప్రథమ చికిత్స అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ మండల ప్రధాన సెక్రటరి గంగ నర్సయ్య, కోశాధికారి కోటగిరి విజయ్, జాయింట్ సెక్రటరి ఆశోక్, శ్రీహరి, న్యూరో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ గంగాధర్, అమందు కృష్ణ, మామిడాల ప్రసాద్, ఆర్ఎంపి, పిఎంపిలు లక్ష్మణ్, ఆనంత్, గంగారెడ్డి, మహేష్‌లు పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అలగడప(మిర్యాలగూడరూరల్), మే 28 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవిహోటల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మిర్యాలగూడ మండలం అలగడప జడ్‌పిహెచ్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించారు. అనంతరం 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొని తమ చిన్న నాటి జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మని, సుదర్శన్‌రెడ్డి, సలీమ్, నిర్మల, విద్యార్థులు పూసపాటి నరేష్, ఎస్‌కె అన్వర్, లింగయ్య, నర్సింహ, భాస్కర్, సునిత, రాజేశ్వరి, జ్యోతిర్మయి, నాగేంద్రమ్మ, ఈశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి మాన్య ప్రవీణ్‌కుమార్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక భరతమాత విగ్రహం దగ్గర బస్టాండ్‌ను అనుకుని ఉన్న టిడిపి జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన గొప్ప నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదుల్లా, రాములు, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని యువ క్రికెట్ క్రీడాకారులు పెగడపల్లి మండల కేంద్రంలో ఒరుగంటి రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఆర్ పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా టోర్నమెంట్లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేసిన పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు డా. బోర్లకుంట వెంకటేష్‌నేత. తృతీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్న సందర్భంగా రాఘవపట్నం క్రికెట్ టీమ్ కెప్టెన్ భూత్కూరి కనకయ్యను, టీమ్ సభ్యులను గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్నాల

# రాఘవపట్నం యువ క్రికెట్ టీంకు అభినందనల వెల్లువ

అంజయ్య, గ్రామ ప్రజలు అభినందించారు. సర్పంచ్ శంకరయ్య, ఎంపిటిసి మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంజయ్యలు మాట్లాడుతూ మన గ్రామంలోని యువ క్రీడాకారులు ముమ్ముందు క్రీడలలో మరెన్నో విజయాలను అందుకొని గ్రామానికి, రాష్ట్రస్థాయిలో మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.